వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 344 మంగళవారం | 06 ఆగస్టు 2024 | పేజీలు : 09 | వెల రూ. 5



8లో..

## వెంకట నారాయణను సన్మానించిన ప్రెస్ క్లబ్

జర్నలిస్టులతో చిట్-చాట్



2లో

## వాతావరణ సమతుల్యతను కాపాడాలి

మొక్కలను విరివిగా పెంచాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



8లో..

## జయశంకర్ సార్ చిరస్మరణీయులు

ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు

ఆయన సేవలను కొనియాడిన వక్తలు

## వానరాల దండయాత్ర



మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలైన కుంభంపల్లి, వల్లెంకుంట గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. సమీప అటవీ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో వస్తున్న కోతులు గ్రామాల్లో బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంటి పై కప్పులను ధ్వంసం చేస్తున్నాయి. రైతులకు చెందిన కూరగాయల తోటలలో చేరి పంటను నాశనం చేస్తున్నాయి. రక్షించాల్సిన అధికారులు స్పందించకపోవడంతో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. -వరంగల్ వాయిస్, మల్హర్

వివరాలు 2లో..




# నేతన్నపై జీఎస్టీ ఉరి

**అనాలోచిత చర్య అంటూ మండిపాటు**

**టెక్స్‌టైల్, చేనేత రంగాలను నిర్వీర్యం చేస్తున్నారంటూ ఆగ్రహం**

**కష్టంగా మారిన ఉపాధి**

**పస్తులతో కాలం గడుపుతున్న కార్మికులు**

**'జాతీయ చేనేత దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం**

దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తోన్న రంగం ఏదైనా ఉందంటే అది కేవలం టెక్స్‌టైల్ రంగమే అని చెప్పుకోవాలి. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన టెక్స్‌టైల్, చేనేత రంగాలకు కేంద్రం సపోర్ట్ కరువైంది. శుష్క వాగ్దానాలు, రిక్త హస్తాలు అన్నట్టుగా మోదీ సర్కార్ వ్యవహరిస్తోంది. చేనేతను ప్రోత్సహించాల్సిన సమయంలో జీఎస్టీ వేయడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా మారింది. దీంతో కార్మికులకు ఉపాధి కష్టంగా మారింది. పనులు లేక చేనేత కార్మికులు పస్తులతో కాలం గడుపుతున్నారు. అప్పుల పాలైన కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటనలు అందరి హృదయాలను కలచి వేస్తున్నాయి. చేనేత, జౌళి రంగాల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, చేనేతపై జీఎస్టీ ఎత్తివేయాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. నేతన్నల ఆకలి చావులపై అందరం సమష్టిగా ఉద్యమించాలి. చేనేత, జౌళి రంగాల సమస్యలపై పార్లమెంట్‌లో నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వరంగల్ వాయిస్ ప్రత్యేక కథనం.

- వరంగల్ వాయిస్, వరంగల్

# నేతన్న పై.. జీఎస్టీ ఉరి

**అనాలోచిత చర్య అంటూ మండిపాటు**

**టెక్స్‌టైల్, చేనేత రంగాలను నిర్వీర్యం చేస్తున్నారంటూ ఆగ్రహం**

**కష్టంగా మారిన ఉపాధి**

**పస్తులతో కాలం గడుపుతున్న కార్మికులు**

**జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేతపై జీఎస్టీ ఎత్తేయాలన్న డిమాండ్ వస్తోంది. జీఎస్టీ వాయింపులను కేంద్రం సవరించేదాకా చర్చించాల్సిన సమయమిది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు అన్ని సందర్భాల్లోనూ ఉద్యమించాలి. అలాగే లోక్‌సభలో సభ్యులు అన్నింటిని మించి ఇదే పెద్ద సమస్యగా చర్చకు తెరలేపాలి. జీఎస్టీ అనే పీడనుంచి నేతన్నలను బయట పడేసేందుకు ఎన్‌డీఏ పక్షాలతో పాటు, ఇండియా కూటమి నేతలు కూడా పోరాడాల్సిన సమయమిది. జీఎస్టీ పేరిట మోదీ సర్కార్ నేతన్నల కడుపుకొడుతోందన్న వాదన వినిపిస్తోంది. టెక్స్‌టైల్, చేనేత రంగాలను నిర్వీర్యం కేంద్రం కుట్ర పన్నిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేశంలోని చేనేత కార్మికులపై కేంద్రానికి ప్రేమ ఉంటే అగస్టు 7న జరిగే జాతీయ చేనేత దినోత్సవం నాటికి టెక్స్ టైల్స్, చేనేత రంగంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ వస్తోంది.

### 2015లో ప్రారంభం..

దేశంలో ప్రతి ఏడు ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించుకుంటున్నారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యం గురించి అవగాహన కల్పించడం, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడమే లక్ష్యంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రంగంలో ఎక్కువ మంది నేత కార్మికులు మహిళలే కాబట్టి, వారికి మద్దతు, కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన అవకాశం లభిస్తోంది. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారు. అయితే 1905లో ఇదే రోజున కోల్‌కతాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన నాటి జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని పాటించడం దీనివెనుక ఉద్దేశంగా చెప్పుకొంటారు. భారతీయ చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచడం ఈ రోజు ప్రాథమిక లక్ష్యం. పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అతి ముఖ్యమైన తిరుగుబాటు.









### జీఎస్టీ రద్దు చేయాలి..

వ్యవసాయం తర్వాత, చేనేత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. దేశంలో 70శాతం మంది మహిళలు చేనేత రంగంపైనే ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. కాబట్టి ఈ రంగం ఉపాధికి అతిపెద్ద చిహ్నంగా మారుతోంది. ఇంతమందికి జీవనోపాది కల్పిస్తున్న చేనేత రంగం జీఎస్టీ అమలుతో కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. చేనేత కార్మికులు చేతితో బట్టలు నేస్తారు. ఒక చీర నేయాలంటే ఒక నేత కుటుంబం మొత్తం నెలల తరబడి శ్రమించాల్సి వస్తోంది. చేనేత కార్మికులు కష్టపడి పనిచేసినా వారికి తగిన ప్రతిఫలం లేక ప్రాధాన్యం ఇవ్వలేదు. అందుకే చేనేత పరిశ్రమ కనుమరుగయ్యే స్థితికి చేరుకుంది. దేశంలో ఉపయోగించే వస్త్రాల్లో 15శాతం మాత్రమే చేనేత వస్త్రాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, నేత కార్మికులకు ప్రాముఖ్యం, ప్రతిఫలాన్ని అందించడానికి భారత ప్రభుత్వం 2015 నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. అయితే చేనేత ఉత్పత్తులపై కేంద్రం విధించిన జీఎస్టీ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తోంది. వారిని ఉరికొయ్యలకు వేలాడదీస్తోంది. చేసేందుకు పనులు లేక జీవనోపాధి కరువై పస్తులతో కాలం గడపాల్సిన పరిస్థితి నెలకొంది. కార్మికులకు ప్రభుత్వాలు అండగా నిలవాలంటే జీఎస్టీ రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు, నాయకులు పాటుపడాల్సిన అవసరం ఉంది.

## చేనేతకు చేయూత టీ పోపా'విద్యా జ్యోతి'

**- మాచన రఘునందన్, తెలంగాణ పోపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి**



చేనేత మగ్గం మీద మగ్గి పోయి, ప్రతిభ ఉన్నా ఉన్నత విద్యకు నోచుకోలేని మెరికలకు చేయూత నిచ్చి, ఆదుకొవడమే విద్యా జ్యోతి ముఖ్య ఉద్దేశ్యంగా 2015 లో టి పోపాను స్థాపించడం జరిగింది. 2015 ఆగస్టు 7 న కొత్త ఢిల్లీ లో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంతో నాంది పలికి, ఆనక ఎవ్వరు టీ పోపాను మాకు సాయం చేస్తారా అని అడగటమే తరువాయి చేతనైనంత సాయం చేస్తూ.. అఖిల భారత పద్మశాలి సంఘం వారు సైతం మీ సేవా యజ్ఞం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలి అని దీవించడం జరిగింది. ముఖ్యంగా 2020 మార్చి నుంచి ఆకస్మికంగా మీద పడ్డ కరోనా కష్ట కాలం మూలంగా ఎన్నో చేనేత కుటుంబాలకు తగిన పని లేక, తయారు చేసిన నేత వస్త్రాలకు సరైన ఆదరణ లేక , కొందరు నైరాశ్యంలో ఉండి తీవ్రమైన చర్యలకు పాల్పడ్డారు. అలాంటి వారినీ తగిన ఆర్థిక సాయం మాత్రమే గాక రేషన్ కూడా ఇచ్చి మీకు భయం అక్కర్లేదు అని అభయం ఇవ్వడం జరిగింది.

# వాతావరణ సమతుల్యతను కాపాడాలి

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**

**వరంగల్ వాయిస్, గోవిందరావుపేట :** వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు విరివిగా మొక్కలు నాటి వాటిని రక్షించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. మంగళవారం గోవిందరావు పేట మండలం చాల్వాయి గ్రామం బుస్సాపూర్ రోడ్డులో గల 5 వ బెటాలియన్ క్యాంపులో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా లేబర్ డైరెక్టర్, ఉపాధి శిక్షణ ప్రత్యేక అధికారి ఎస్.క్రిష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఓఎస్డి మహేష్ బాబా సాహెబ్ గీతే, డీఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, సీఎంటి టి.అలెక్ లతో కలసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం వ్యాస రచన, ఉపన్యాస పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సరిఫికేట్స్, బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చెట్లను పెంచకపోవడం, ఉన్న చెట్లను నరికి వేయడం వంటి కారణాలతో వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో విఫలమవుతున్నామన్నారు. అందువల్ల పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని, మొక్కల పెంపకంలో భాగంగా పండ్ల మొక్కలతో పాటు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ఐదు రోజులు మాత్రమే కాకుండా నిరంతప్రక్రియగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్న జిల్లా అని, జిల్లాలో 100 కిలోమీటర్ల మేర గోదావరి నది పరవాళ్ళు, ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించే పర్యాటక ప్రాంతాలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఉందని మంత్రి కొనియాడారు. ఒక ప్రణాళిక బద్ధంగా చెట్ల పెంపకం జరిగేలా చూడాలని జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ను కోరారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలను నాటడం జరుగుతుందని నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా తప్పనిసరిగా చూసుకోవాలని సూచించారు. మొక్కలను కాపాడే బాధ్యత కేవలం అధికారులదే కాదని ప్రతి ఒక్కరి తప్పనిసరి విధులలో మొక్కలను కాపాడడం ఒక భాగం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోకపోతే అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ పీ రవీందర్, మండల ప్రత్యేక అధికారి విజయ చంద్ర, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్తకు సార్థకత

**జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి ప్రొఫెసర్ భూక్య బాబురావు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ కోసం తన పోరాటం, పరిశోధనలు, విద్య అధ్యయనాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరు గడించారని జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి ప్రొఫెసర్ భూక్య బాబురావు కొనియాడారు. జానపద గిరిజన విజ్ఞాన పీఠం, వరంగల్లు ప్రాంగణంలో మంగళవారం జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేసి ఆయన ఘనకీర్తిని ఘనంగా చాటారు. తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహానీయుడన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, జూనియర్ అసిస్టెంట్ పరవస్తు విజయలక్ష్మి, సిద్దోజు సునంద, కస్తూరిబాయి తదితరులు పాల్గొని కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు కొనియాడి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

# వాహనదారులకు జరిమాన

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడిన ముగ్గురికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.4,500 జరిమాన విధించినారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 23 మందికి రూ.36,300 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు.

## కళాక్షేత్రానికి గద్దర్ నామకరణం చేయాలి



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** గద్దర్ విగ్రహానికి అనుమతినివ్వాలని కళాక్షేత్రానికి గద్దర్ నామకరణం చేయాలని డీఎంఎస్ఏ, టీఎస్ఎఫ్, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. డీఎంఎస్ఏ, టీఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి బాలసముద్రంలోని కళాక్షేత్రం ఆవరణలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఎస్ఏ అధ్యక్షుడు దూడపాక నరేష్ మాట్లాడుతూ గద్దర్ విగ్రహాన్ని కళాక్షేత్రం ఆవరణలో వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నెల రోజుల నుంచి గద్దర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వకుండా గద్దర్ పోరాటాన్ని,ఉద్యమాన్ని అవమానిస్తున్నారని ఆరోపించారు. టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్ మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటు చేయకపోవడం గద్దర్ ఉద్యమాన్ని, తెలంగాణ ఉద్యమాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. కళాక్షేత్రానికి గద్దర్ నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. గద్దర్ వేసిన కల్చరల్ ఉద్యమాన్ని ఆధారం చేసుకొని, రాజకీయ ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, వరంగల్ అధికారులు గద్దర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థి నాయకులు, ప్రజా, కుల సంఘాల నాయకులందరిని కలుపుకొని వరంగల్ జిల్లాలో ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. గద్దరన్నకు అవమానం జరిగితే ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూడపాక సురేష్, కొత్తూరు జేఏసీ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి, డీబీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రోహాన్, డీఎంఎస్ఏ వరంగల్ జిల్లా నాయకులు ఠాగూర్, టీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రామంచ శ్రీను, విద్యార్థులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కోతుల బెడద



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలు అయిన కుంభంపల్లి, వల్లెంకుంట గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని, ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమీప అటవీ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో వస్తున్న కోతులు గ్రామాల్లో చొరబడి నానా భీభత్సం సృష్టిస్తున్నాయని, ఇళ్లల్లో చొరబడి మనుషులపై దాడులు చేసి వంట సామాగ్రి సైతం ఎత్తుకపోవడంతో పాటు ఇంటిపై కప్పులను ధ్వంసం చేస్తున్నాయని వారు తెలిపారు. అదేవిధంగా రైతులకు చెందిన కూరగాయల తోటలలో చేరి పంటను నాశనం చేస్తున్నాయని, అధికారులు స్పందించి కోతుల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మిషన్ భగీరథ నీరు వృథా



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కొండంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సల్లపల్లె క్రాస్ సమీపంలో మిషన్ భగీరథ పైపు లైన్ ఎయిర్ వాల్వు నుంచి నీరు వృథాగా పోతుంది. ఇది గమనించిన కొందరు రైతులు నీరు వృథాగా పోకుండా కవర్లతో కప్పి ఉంచినప్పటికి నీరు ఆగడం లేదు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి ఎయిర్ వాల్వ్ నుంచి వృథాగా పోతున్న నీటిని అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వాములు కావాలి



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**వరంగల్ వాయిస్, శాయంపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఐదు రోజుల పాటు ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఉదయం శాయంపేట మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగాణంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం అంబేద్కర్ బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చీపురు చేతపట్టి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలన్నారు. పచ్చదనం పరిశుభ్రతతో గ్రామాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఫణి చంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల అధికార ప్రతినిధి చిందం రవి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, మాజీ ఏఎంసీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, నాయకులు మోత్కూరి భాస్కర్, మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్, వరదరాజు, మామిడి మారుతి, చిరంజీవి, ఎండీ సాదిక్ పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛదనం-పచ్చదనం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానం చేసినట్లయితే వారు నివసించే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఈ కార్యక్రమంలో రెండో రోజు కరీమాబాద్ రామస్వామి గుడి ప్రాంతంలో డివిజన్ ఆఫీసర్ సానిటరీ ఇన్ స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో ర్యాలీ, శ్రమదానం, మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరయ్యారు. ప్రతి వ్యక్తి ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు వారానికి ఒకసారి శ్రమదానం చేసినట్లయితే ఎటువంటి అంటు వ్యాధులు దరిచేరకుండా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలుగుతామని ఆయన అన్నారు. కరీమాబాద్ రామస్వామి గుడి ప్రాంతంలో నల్ల కలెక్షన్ లీకేజీ వృథాగా వారం రోజుల నుంచి నీరు పోతుందని, నల్లాలున్న వారికి వారం రోజుల నుంచి నీరు రావడం లేదని స్థానిక ప్రజలు తెలిపడంతో వెంటనే ఆయన అధికారులకు ఫోన్ చేసి నీటి పంపిణీ సరిగా జరగాలని ఆదేశించారు. మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కళాకారులు పాటలు పాడి ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ వెంకన్న, వార్డు ఆఫీసర్ ఎన్.శంకర్, సాంబె రజిత, ఆర్పీలు శోభా, శారద, స్రవంతి, మాధవి, రాధిక, వినోద, లావణ్య, స్వర్ణలత, శ్రీలత, ఆశా కార్యకర్తలు, పద్మ, వీణ, జవాన్ ప్రశాంత్, ఓబీలు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అక్కా చెల్లెల్లు





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 9వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో హనుమకొండకు చెందిన అక్కా చెల్లెల్లు అనపురం హాసీని స్వర్ణ పథకం, మిధున కాంస్య పతకం సాధించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో అండర్-12 బాలికల కటాఫ్ విభాగంలో హాసిని అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించింది. అదేవిధంగా అండర్-12 విభాగంలో మిధున తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం రాణించింది. ఈ మేరకు స్వర్ణ, కాంస్య పతకం సాధించిన వారిని వరల్డ్ పునకోషి షోటోకాన్ కరాటే ఆర్గనైజింగ్ ఇండియా ప్రెసిడెంట్ హసన్ ఇస్మాయిల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్, అసోసియేషన్ బాధ్యులు, కోచ్ రెడ్డబోయిన భరత్, క్రీడాకారులు, తల్లిదండ్రులు అనపురం అశోక్-లావణ్య అభినందించారు.

# ఎస్టీలో ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలమే



### ఎల్ హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ నాయక్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానికంగా హరిత కాకతీయ హోల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం బానోతు ప్రవీణ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యకుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పీఎస్ నంగారాభేరి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు సునీల్ నాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలలో అట్టడుగున ఉండి సామాజికంగా వెనుకబడిన గిరిజన తెగలు, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా వర్గీకరణ జరగవలసిందేనని చెప్పారు. ఎస్టీ తెగలలో కొన్ని తెగలు ఎక్కువగా లాభపడ్డాయని, అగ్రకుల నాయకులు, అదేవిధంగా రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు పదే పదే చెప్పడం జరుగుతుంది. మనకు తెలంగాణలో 10శాతం రిజర్వేషన్ అమలు అవుతుంది. ఈ రిజర్వేషన్ సరైన పద్దతిలో అమలు చేస్తే రాజ్యాంగబద్దంగా లంబాడీలకు రావలసిన వాటా వస్తుంది. మన తోటి ట్రైబ్స్ మన మీద పడి ఏడవకుండా మేమెంత మందిమో మాకు అంత వాటా, అనే నానుడితో ఎవరి వాటా వాళ్లకు కేటాయించాలని చెప్పారు. అప్పుడు వాళ్లకు కూడా అన్నిరంగాల్లో, ఉద్యోగాలల్లో, మెడికల్, ఇంజినీరింగ్ సీట్లలో, మరే ఇతర రిజర్వేషన్లలో వాళ్లకు కూడా సామాజిక న్యాయ ప్రాతిపదికన ప్రాధాన్యత లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రేవంత్ నాయక్, సంతోష్ నాయక్, నాగు నాయక్, హరీష్ నాయక్, మను నాయక్, భాద్రీనాయక్, పూలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు జీవితం అంకితం చేసిన వ్యక్తి జయశంకర్

## టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట :** తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతమూర్తి జయశంకర్ సార్ అని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (టీజీ ఎన్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం నక్కలగుట్టలోని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీ ఎన్పీడీసీఎల్ ), విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇంచార్జి డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, టి.మధుసూదన్ లు జయశంకర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసిన వ్యక్తి జయశంకర్ సార్ అని, తెలంగాణ కల సాకారానికి గుండెల నిండా పోరాట స్ఫూర్తిని నింపి ఉద్యమ బాటను శ్రేణులకు అందజేశారన్నారు. మామూలు వ్యక్తి ఒక శక్తిగా, మహాపండితుడిగా ఎదిగిన తీరుకు ఆయన నిలువెత్తు నిదర్శనమని అన్నారు. అధ్యాపకుడిగా సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ గా , కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఎన్నో ఉన్నత పదవులు పొందారని తెలిపారు. నాన్ ముల్కి ఉద్యమంలో, సాంబార్–ఇడ్లి గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ వాదాన్ని అంతర్జాతీయ, జాతీయ సదస్సులో వినిపించిన జయశంకర్ వాణి బలంగా నిలబడిందన్నారు. ఉద్యమానికి అంకితమయ్యే ఉపన్యాసాలతో పుస్తక రచన ద్వారా తెలంగాణ వాదాన్ని వినిపించారన్నారు. వారి ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డైరెక్టర్(హెచ్ఆర్డి) బి.అశోక్ కుమార్, ఇంచార్జి డైరెక్టర్(ప్రాజెక్ట్స్) టి.సదర్ లాల్, ఇంచార్జి డైరెక్టర్ (ఆపరేషన్) టి.మధుసూదన్, సీజీఎంలు కే.తిరుమల్ రావు, రాజు చౌహాన్, కె.కిషన్, రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరి కె.రమేష్, జీఎంలు మాధవరావు, దేవేందర్, శ్రీకృష్ణ, గిరిధర్, నాగప్రసాద్, శేషారావు, వేణుబాబు, ఇంజినీర్స్, అకౌంట్స్, పీఅండ్ జీ ఉద్యోగులు, ఆర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** స్వరాష్ట్ర సాధనకు మార్గం చూపిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల అధికార ప్రతినిధి చిందం రవి, నాయకులు భాషని చంద్రప్రకాష్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, ఎండి వలి హైదర్, చిట్టి రెడ్డి జంగారెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, మారెపల్లి రాజేందర్, భాషని చంద్రమౌళి, మామిడి మారుతి, ఎండీ సాదిక్, వరదరాజు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో..

బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు అరికెళ్ల ప్రసాద్, పోతు రమణారెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు పొడిసెట్టి గణేష్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు అరికెళ్ల వెంకట్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కుతాటి రమేష్, నవోదయ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపల్ కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్స్, మడికొండ సంపత్ కుమార్, పసుల లావణ్య రమేష్, చందుపట్ల సుజాత, తిరుపతి రెడ్డి, పంచగిరి జయమ్మ, రజనీ, నవీన్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన జీవితమంతా పోరాడిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తొర్రూరు డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డిప్యూటీ తహసిల్దార్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరుగే కొద్ది రోజుల్లోనే తను పరమపదించడం బాధాకరమని, తన సేవలు తెలంగాణ ప్రజలు మరిచిపోలేరని, తెలంగాణ అంటేనే ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది గాని ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ప్రజలు ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలో పయనించి బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్.ఐ) బషీర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ లు యశ్వంత్, వనిత, నర్మద, జ్యోతి, రికార్డు అసిస్టెంట్లు సందీప్, రమేష్, సుధాకర్, కార్యాలయ సబర్డినేట్ దూగుంట్ల శ్రీనివాసరావు, ధరణి ఆపరేటర్ ప్రశాంత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరులో..



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రొఫెసర్ ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అన్నారం చౌరస్తాలో గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ 9వ వార్షికోత్సవం పురస్కరించుకొని కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసచారి, పాలకుర్తి దేవస్థాన కమిటీ డైరెక్టర్ తంగేళ్లపల్లి సోమ సత్తయ్య చారి, జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు దేవరకొండ కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సిరికొండ విక్రమ్ కుమార్, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం తాడిచెర్లలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీఓ శ్యామ్ సుందర్ పాల్గొని జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్ కుమార్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఏకశిలా పార్కులో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం బాలసముద్రం ఏకశిలా పార్కులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి తెలంగాణ నిర్మాణానికి కృషి చేసిన ఆయన సేవలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె బాబురావు, వీసం సురేందర్ రెడ్డి, రాయపురం సాంబయ్య, కనపర్తి కిరణ్, తంగళ్లపల్లి తిరుపతి, పోరెడ్డి మహేందర్ రెడ్డి, పుల్ల రవీందర్, చింత ప్రకాష్, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఏవీవీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో..




**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక ఏవీవీ జూనియర్ కళాశాలలో ఆచార్య జయశంకర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.భుజేందర్ రెడ్డి మాట్గాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ నిర్వహించిన ప్రముఖ పాత్ర గురించి తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏవీవీ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నేడు నిర్వహింపబడుచున్న ఆచార్య జయశంకర్ జన్మదిన వేడుకలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలుపుతూ నేటి తరం విద్యార్థులు అందరూ జయశంకర్ జన్మ వృత్తాంతం గురించి తెలుసుకోవలసిన అవసరముందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యాఖ్యాతగా విచ్చేసిన సంకటాల సంజీవ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ గారు వారి జీవిత పర్యంతం అంతా కూడా తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ఎలా నిర్విరామ పోరాటం కొనసాగించారో సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### పరకాలలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ పరకాల కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకుడు సీహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత, టైపిస్ట్ మసూద్ అలీ, కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ సేవలు ఎనలేనివి




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ సిద్ధాంతకర్తగా రాష్ట్ర సాధనకు బ్రతికున్నంత కాలం అలుపెరగకుండా కృషిచేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో స్వపరిపాలన, సుపరిపాలన సాధ్యమని సాధికారికంగా ప్రజలను చైతన్యపరిచిన దార్శనికుడు జయశంకర్ సార్ అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఖైరతాబాద్ లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో జయశంకర్ ససందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి అంజలి ఘటించారు. అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటం వద్ద పుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన సభలో డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రసంగిస్తూ "తెలంగాణ" రాష్ట్రం నిమిత్తం యావత్ దేశాన్ని మెప్పించి, ఒప్పించిన వారిలో జయశంకర్ సార్ దే మొదటి స్థానం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సభ్యులు శుభప్రద్ పటేల్, కే. కిషోర్ గౌడ్, అసిస్టెంట్ సెక్రెటరీ జి. సతీష్, ఓఎస్డీ కే.తులసిరామ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో..



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో సర్వీస్ బిల్డింగ్ లో చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. రెండేళ్లపాటు గొంతు క్యాన్సర్‌తో బాధపడిన ప్రొఫెసర్ జయశంకర్ 2011 జూన్ 21 మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు డివిజనల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు ట్రేడ్ యూనియన్ నాయకులు కుల సంఘాల ప్రతినిధులు మరియు అర్టీజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా, తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం రీజనల్ మేనేజర్ కార్యాలయంలో వరంగల్ రీజియన్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజనల్ మేనేజర్ డి.విజయ భాను ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎం డి.విజయ భాను మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషిని కొనియాడారు. తమ జీవితకాలమంతా తెలంగాణ రాష్ట్ర సాధననే ఊపిరిగా జీవించారు. తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను అర్థమయ్యేలా వివరించి అందరినీ ఉద్యమ సన్నద్ధులుగా తీర్చిదిద్దారు. ఆయనను తెలంగాణ జాతిపిత అని కీర్తించడంలో ఎలాంటి సందేహాలు లేవు. ఈ కార్యక్రమంలో కే. భాను కిరణ్ డిప్యూటీ ఆర్ ఎం, శ్రీ భాస్కర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అకౌంట్స్, పర్సనల్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచి జయశంకర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రొఫెసర్ జయశంకర్ సర్ చూపిన బాటలో పయనిస్తామని తెలంగాణే శ్వాసధ్యాసగా జీవించిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనం(ఏకశిలా పార్కు) లోని జయశంకర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత, హసన్ పర్తి మండలం భీమారం కేంద్రంలోని జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కేసీఆర్ కు స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అండగా దిక్సూచిగా నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏకశిలా పార్కును ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనంగా మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, రంజిత్ రావు, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్లు జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, లక్ష్మీ నారాయణ, బాబు రావు, డివిజన్ అధ్యక్షులు మనోజ్, సదాంత్, కోటేశ్వర్ రావు, ఖలీల్, సీనియర్ నాయకులు నయీమొద్దీన్, రవీందర్ రావు, పరుశు రాములు, జానకీ రాములు, విజయ్,శ్యామ్ సుందర్ రెడ్డి, మహేష్, రఘు, రామ్మూర్తి, బుద్దె వెంకన్న, సంపత్, రాజు, ఇస్మాయిల్, రమేష్, కిట్టు, మహమూద్, విద్యార్థి సంఘాల నాయకులు గంద్రకోట రాకేష్ యాదవ్, వీరస్వామి, అనిల్, ప్రణయ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, పంగిడిపల్లి :** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి త్యాగాలను, సేవలను కొనియాడుతూ వారి సేవలు మరువలేనివని ఉపాధ్యాయ బృందం అన్నారు. అనంతరం ఎంపీయూపీఎస్ పంగిడిపల్లిలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వసంతరాణి, ఉపాధ్యాయులు కురిమిళ్ల సారయ్య, ప్రతాపగిరి శ్రీనివాసు, వి.వెంకట్రాజం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్కజి పాఠశాలలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ మర్కజి పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. మొదట జయశంకర్ సార్ చిత్రపటానికి ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జీవీ రామారావు ,శ్రీనివాస్ పూలమాల వేశారు. తర్వాత ఉపాధ్యాయులందరూ పూలు చల్లి జయశంకర్ జయంతి వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమకొండ కలెక్టరేట్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించడం జరిగింది. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డీఆర్ఓ గణేష్, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దివంగత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఆచార్య జయశంకర్ స్మృతి వనంలో దివంగత జయశంకర్ జయంతి వేడుకలలో భాగంగా విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం ఆద్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ తో కలిసి పరపతి సంఘ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జయశంకర్ సార్ అమర్ రహే అని, జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దామని నినదించారు. పరపతి సంఘం సంఘ అధ్యక్ష,కార్యదర్శులు సిద్ధోజు విద్యాసాగర్,వేల్పుల దేవాచారి ఉపాధ్యక్షుడు శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, సంయుక్త కార్యదర్శి చిలుపూరి శ్రీధర్, డైరెక్టర్లు మట్టెవాడ బ్రహ్మావారి, రాగి కరుణాకర్, పుష్పాల ఆంజనేయులు, సిద్ధోజు సూర్యప్రకాశ్, విశ్వబ్రాహ్మణ జాతీయులు పిన్నోజు సదానందచారి, శ్రీధర్ పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా ప్రొ. జయశంకర్ చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. జయశంకర్ కు నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, డేవిడ్ రాజు, పరిపాలన విభాగం ఏఓ రామకృష్ణతో పాటు ఆర్ఐలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, పరిపాలన విభాగం, పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఉన్నారు.

# ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్-2024

## ప్రారంభించిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భావి తరపు డాక్టర్ కలాం, డాక్టర్ హెచ్. జి ఖోరానా, డాక్టర్ ఎం ఎస్ స్వామినాథన్, సర్ జె సి బోస్ లను కనుగొనే ప్రయత్నంలో అంతే ( ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్)- 2024 ను ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ( (ఏఈఎస్ఎల్ ) ప్రారంభించింది. తమ ప్రతిష్టాత్మక స్కాలర్ షిప్ పరీక్ష అంతే ( ఏఎన్ టీహెచ్ఈ ) ప్రారంభించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకోవటాన్ని గుర్తుచేసుకుంటూ, టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్ లలో జాతీయ అగ్రగామి అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్(ఏఈఎస్ఎల్), విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ ( ఏఎన్ టీహెచ్ఈ )(అంతే ) 2024 తాజా ఎడిషన్ ను మంగళవారం వరంగల్ లో ప్రారంభించింది. హనుమకొండ, వరంగల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో భరత్ కుమార్ ఎం(రీజనల్ సేల్స్, గ్రోత్ హెడ్), అమిత్ (డిప్యూటీ డైరెక్టర్), కేవీ సుదర్శన్ (ఏరియా బిజినెస్ హెడ్), ఆడెపు నాగరాజు (బ్రాంచ్ హెడ్) అండ్ ఆర్.లక్ష్మణ్ (అసిస్టెంట్ డైరెక్టర్) పాల్గొని తాజా ఎడిషన్ ను మంగళవారం నక్కలగుట్టలోని క్యాంపస్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్(ఏఈఎస్ఎల్) సీఈఓ, ఎండీ దీపక్ మెహ్రోత్రా మాట్లాడుతూ "విద్యార్థుల ఆకాంక్షలు, సామర్థ్యాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ( ఏఎన్ టీహెచ్ఈ )అంతే కీలక పాత్ర పోషిస్తుందన్నారు. VII-XII తరగతి విద్యార్థులకు గణనీయమైన నగదు అవార్డులతో పాటు 100 శాతం స్కాలర్ షిప్ ను పొందే అవకాశాన్ని అంతే ( ఏఎన్ టీహెచ్ఈ) అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు అత్యుత్తమ విద్యార్థుల కోసం యూఎస్ఏలోని ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ కు 5 రోజుల అన్ని ఖర్చులు-చెల్లింపుతో కూడిన పర్యటనను అందిస్తున్నారు. అంతే (ఏఎన్ టీహెచ్ఈ )2024తో, మేము భవిష్యత్ వైద్యులు, ఇంజినీర్లను పెంపొందించడానికి శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, గణితం రంగంలో భారతదేశం గర్వించేలా మార్గదర్శకత్వం వహించే తదుపరి ఏపీజే అబ్దుల్ కలాం,హెచ్ జీ ఖోరానా, ఎంఎస్ స్వామినాథన్, జేసీ బోస్ కోసం శోధించడానికి జాతీయ ప్రతిభ శోధనను ప్రారంభిస్తున్నామన్నారు. అంతే 2024 అక్టోబర్ 19 నుంచి 27 మధ్య ఆన్ లైన్, ఆఫ్ లైన్ జరుగుతుందన్నారు. (ఏఎన్ టీహెచ్ఈ) అంతే ఆఫ్ లైన్ పరీక్షలు-2024 అక్టోబర్ 20 నుంచి 27 తేదీలలో దేశవ్యాప్తంగా ఆకాష్ ఇన్ స్టిట్యూట్ లోని 315o కేంద్రాలలో నిర్వహించబడతాయని తెలిపారు. అయితే ఆన్ లైన్ పరీక్షలను అక్టోబర్ 19 నుంచి 27, 2024 వరకు ఎగ్జామ్ విండో సమయంలో విద్యార్థులు తమకు అనుకూలమైన ఒక గంట పస్లాట్ ను ఎంచుకోవచ్చున్నారు. ( ఏఎన్ టీహెచ్ఈ ) అంతే 2024 కోసం ఫారమ్ ను సమర్పించడానికి చివరి తేదీ ఆన్ లైన్ పరీక్ష ప్రారంభానికి మూడు రోజుల ముందు, ఆఫ్ లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు ఉంటుందన్నారు. ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానాలు రెండింటికీ పరీక్ష రుసుం రూ.200 ఉంటుందని విద్యార్థులు ఈ నెల 15 లోపు నమోదు చేసుకుంటే రిజిస్ట్రేషన్ ఫీజులో ఫ్లాట్ 50 శాతం తగ్గింపును కూడా పొందవచ్చని తెలిపారు.

## అక్రిడిటేషన్ల జారీలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** అన్ని పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు నివ్వడాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ ) స్వాగతించింది. ఈ మేరకు మంగళవారం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యూజే(ఐ ) అనుబంధ టీఎస్ జెయు రాష్ట్ర నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి జల్దీ రమేష్ లు మాట్లాడుతూ టీఎస్ జేయూ, టీజేఏ, టీజేఘఏసీల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడిటేషన్ల జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులలో లోపాలను ఎత్తిచూపుతూ జీవోను రద్దు చేయాలని కోరుతున్న విషయం విధితమే అన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చిన్న పత్రికలలో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డులు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016లోని షెడ్యూల్ ఈ ని హైకోర్టు కొట్టి వేయటం అభినందనీయమన్నారు. చిన్న పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏబీసీడీ కేటగిరీలుగా విభజించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడినట్లు వారు తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ధర్మసనానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మడతపల్లిలో తల్లిపాల వారోత్సవాలు




**వరంగల్ వాయిస్, రేగొండ :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రేగొండ మండలం మడతపల్లి గ్రామనికి చెందిన అంగన్ వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యతపై వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. బిడ్డకు తల్లిపాలే సురక్షితంగా, పుష్టికరంగా అన్ని రకాల పోషకాలు అందుతాయన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వరాదన్నారు. అనంతరం డబ్బా పాలు వద్దు అమ్మ పాలు ముద్దు అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, మడతపల్లి రజిత, రజిత, ఆయాలు, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంగళవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షుడు మేరుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో కాళేశ్వరంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. కాళేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చకినారపు సమ్మయ్య ఉపాధ్యక్షుడిగా గోర శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా లేతకారి చరణ్ దాస్, సహాయ కార్యదర్శిగా ఇనుముల సంతోష్, కోశాధికారిగా మేకల మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బెల్లంపల్లి రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు మేకల సురేష్ బొల్లం కిషన్, రెవెల్లి సంతోష్, గోర దేవయ్య, చాకినారపు రాజబాబు, మోతే తిరుపతి, లేతకారి శ్రీనివాస్, లేతకారి రవి, లేతకారి అశోక్, మోతె రాజయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో చాలా సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు 17514 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వెంటనే క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కింద సేవలు వినియోగించుకుంటున్న ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు మాత్రం ముందుకు రావకపోవడం దారుణమన్నారు. దీంతో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా అన్ని క్యాడర్స్ కు 510 జీవో ను వర్తింప చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4000 వేల మందికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని వెంటనే 510 జీవో అమలయ్యేలా చర్యలు వెంటనే తీసుకోవాలన్నారు.

# మూట బ్యారగాళ్లను నేత కార్మికులుగా గుర్తించాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి మూట బేరగాళ్లను నేత కార్మికులుగా గుర్తించి వారి సంక్షేమానికి బాటలు వేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ ప్రాంతంలోని ఓ భవనంలో ఏర్పాటు చేసిన అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా వడ్నాల నరేందర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలను సభ్యులు చర్చకు తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం తెలిపారు. ఈ సందర్భంగా వడ్నాల నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం కడు పేదరికంలో కుటుంబాలను నెట్టుకొస్తున్న నేత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పద్మశాలీల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు సంక్షేమ పథకాలు అమలుచేసి ఆదుకోవాలన్నారు. సరైన ఉపాధి లేక నేత కార్మికులు వలసలకు పోతూ ఇతర రాష్ట్రాల్లో వలస బతుకులు బతుకుతున్నారని, మరికొంత మంది ఈ రంగంలో ఉపాధి లేక కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు రైతులు, ఇతర కులాలపై దృష్టి సారిస్తుందే కానీ, పద్మశాలి కులస్తుల అభ్యున్నతికి పాటుపడడం లేదని మండిపడ్డారు. వారి అభివృద్దే ధ్యేయంగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వైద్యం రాజ్ గోపాల్, తవుటం రవీందర్, బొప్ప శివశంకర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, కార్యదర్శి సక్కురి సంతోష్ రాజు, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, పోరండ్ల రమేష్, వెంగళ వేణుగోపాల్, కార్యదర్శి తుమ్మ శోభన్ బాబు, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, సభ్యులు వెంగళ బాలకృష్ణ, గడ్డం మధుకర్, గాడిపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## గద్దరకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజా గాయకుడు గద్దరన్న ప్రథమ వర్ధంతిని ములుగులోని డీఎల్ఆర్ గార్డెన్‌లో గోల్కొండ బుచ్చన్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్యతిథిగా హాజరై గద్దరన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గద్దరన్న గురించి బాదం ప్రవీణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉద్యమ నాయకుడు ముంజాల భిక్షపతి గౌడ్, ములుగు జిల్లా కళాకారులు పాల్గొన్నారు.



## ఆయ్ సినిమాతో వస్తున్న నార్నే నితిన్

మ్యాడ్ సినిమాతో గతేడాది హిట్ కొట్టిన అగ్ర నటుడు ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ ఈసారి మరో ఫన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. నార్నే నితిన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం ఆయ్. ఈ సినిమాను ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగస్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ చూస్తుంటే గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. అయితే ఆయ్ మూవీ ట్రైలర్, పాటలు చూసిన ప్రేక్షకులు ఈ మూవీ యూత్‌ని బాగాఆకట్టుకోబోతుందని చెబుతున్నారు. మరోవైపు ఆయ్ సినిమా గీతా ఆర్ట్స్2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతుండటం మూవీ విడుదల తర్వాత రాఖీ పండుగతో పాటు లాంగ్ వీకెండ్ వస్తుండటంతో మూవీకి ప్లస్ అయ్యే అవకాశం ఉన్నట్లు చిత్రయూనిట్ అలోచిస్తున్నట్లు సమాచారం. అయితే అదేరోజు టాలీవుడ్‌లో రెండు పెద్ద సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్‌తో పాటు రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాలు ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాలు థియేటర్‌లు లేక కొట్టుకుంటుంటే ఈ మధ్యలోకి ఎన్టీఆర్ బావమరిది చిత్రం ఆయ్ వచ్చి చేరింది. అంజి కంచిపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ మిరియాల ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఆయ్ సినిమాకు ప్రమోషన్స్ భారీ స్థాయిలో చేస్తే మాత్రం ఈ సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పవచ్చు. ఒకింత ఎక్కువ మొత్తం బ్జడెట్ తో ఈ సినిమా తెరకెక్కుతోందని తెలుస్తోంది. ఆయ్ సినిమా ఇతర భాషల్లో సైతం విడుదలవుతుందేమో తెలియాల్సి ఉంది.





## క్రెడిట్ అంతా కృష్ణవంశీదే !

తాజాగా జరిగిన 69వ ఫిలిం ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో రంగమార్తాండ సినిమాకు రెండు అవార్డ్స్ వరించాయి. బెస్ట్ యాక్టర్ మేల్ క్యాటగిరిలో ప్రకాష్ రాజ్ కు అలాగే బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ మేల్ క్యాటగిరిలో బ్రహ్మానందంకు అవార్డ్స్ రావడం విశేషం. ఈ సందర్భంగా నిర్మాత కాలిపు మధు మాట్లాడుతూ.. 'ఆగస్ట్ 5న పుట్టినరోజు జరుపుకుంటున్న నాకు ఈ పుట్టినరోజు చాలా ప్రేత్యేకం, మా రంగమార్తాండ సినిమా ఫిలిం ఫేర్ అవార్డ్స్ సొంతం చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ క్రెడిట్ మొత్తం కృష్ణవంశీ గారికి చెందుతుంది, త్వరలో మరో మంచి ప్రాజెక్టు సుమంత్ గారితో సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో 'మహేంద్రగిరి వారాహి' సినిమాతో రాబోతున్నానని తెలిపారు.





## మరోమారు త్రిషతో..

వెండితెరపై కొన్ని జోడీలు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి వాటిలో ప్రభాస్- త్రిష జంట ఒకటి. ఇప్పటికే వీళ్లిద్దరూ కలిసి మూడు సినిమాల్లో కనిపించారు. ఇప్పుడు మరోసారి వీరు స్క్రీన్‌పై మెరవనున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రభాస్- త్రిష కలిసి నటించిన 'వర్షం', 'బుజ్జిగాడు', 'పౌర్ణమి' సినిమాలు వినోదాన్ని పంచాయి. ఇప్పుడు మరోసారి ఈ జోడీ 'స్పిరిట్'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిషను ఎంపికచేయాలనే ఆలోచనలో ఉందట చిత్రబృందం. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపినట్లు టాక్ వినిపిస్తోంది. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కించనున్నారు. స్క్రిప్ట్‌కు సంబంధించిన ప్రాథమిక పనులు దాదాపు పూర్తయినట్లు దర్శకుడు సందీప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ ఏడాది చివర్లో చిత్రీకరణ మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## ఎన్టీఆర్‌తో నాకు ఓకే

ఫిలింఫేర్ అవార్డు అందుకున్న జోష్‌లో ఉన్న హీరోయిన్ కీర్తి సురేశ్.. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. ఎన్టీఆర్‌తో కలిసి వర్క్ చేయాలనుందన్నారు. మొదటిసారి ఎన్టీఆర్‌ను 'మహానటి' ఆడియో లాంచ్ ఈవెంట్‌లో చూశాను. ఆయనతో కలిసి వర్క్ చేయాలనుంది. తెరపై మా జంట బాగుంటుంది. 'మహానటి' హిట్ తర్వాత ఆయన మా టీమ్ అందరికీ పార్టీ ఇచ్చారు. చాలా మంచి వ్యక్తి. ఎనర్జిటిక్‌గా ఉంటారు అని తన మనసులో మాటను కీర్తి బయటపెట్టారు. ఇక ఫిలింఫేర్ ఈవెంట్‌లో మీడియాతో కీర్తి మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఒక్కరోజు అల్లు అర్జున్‌లా లైఫ్ లీడ్ చేయాలనుకుంటానని చెప్పారు. ఆయనకు ప్రజల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్నారు. ఆయనలా డ్యాన్స్ చేయాలనుకుం టున్నానని చెప్పారు. ప్రస్తుతం కీర్తి సురేశ్ నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆమె ప్రధాన పాత్రలో సుమన్ కుమార్ తెరకెక్కిస్తున్న వినోదాత్మక చిత్రం 'రఘుతాత'. ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలై మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. హిందీ రాని ఓ తమిళ అమ్మాయి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొందనే నేపథ్యంలో ఈ చిత్రం రానుంది. ఆగస్టు 15న ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



## మంత్రి సీతక్కకు వినతి

**వరంగల్ వాయిస్, ములుగు :** జర్నలిస్టుల సమస్యలపై ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కి చెందిన జర్నలిస్టులు మంగళవారం మంత్రి సీతక్క కు విలేకరుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎనగందుల కొమురయ్య మాట్లాడుతూ జిల్లాలోని విలేకరులు గత 15 సంవత్సరాలుగా ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, గత రెండు సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు జర్నలిస్టులకు సానుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇవ్వక పోవడంతో నిరాశ చెందామన్నారు. డిసెంబర్ లో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులలో మళ్లీ ఆశలు చిగురించాయని, ములుగు జిల్లా, మండల కేంద్రాలలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అక్రెడిటేషన్లతో సంబంధం లేకుండా జేహెచ్ఎస్ పథకం కింద అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులన్నింటిలోనూ క్యాష్ లెస్ వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని కోరారు. మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో వివిధ కులాలకు చెందిన విలేకరులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పథకాలను వర్తింపచేసేలా చూడాలన్నారు. జనవరి నెలలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సమీపంలో ప్రెస్ క్లబ్ కోసం భూమి పూజ చేసిన స్థలంలో భవనాన్ని వెంటనే నిర్మించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గతంలో అక్రిడిటేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు ఇప్పటివరకు అక్రిడిటేషన్లు మంజూరు చేయలేదని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్లను అందించేలా జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓలకు ఆదేశాలు ఇవ్వాలని, ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ తరపున మంత్రికి వినతిని అందజేశామని తెలిపారు. ఈ విషయంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఉపాధ్యక్షుడు చుంచు రమేష్, జాయింట్ సెక్రటరీ ఆలుగొండ రమేష్, కోశాధికారి సంగ రంజిత్, కమిటీ మెంబర్లు ఆవుల వెంకన్న, చల్లగురుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతుల ప్రదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆర్టీసీ డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అందజేస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు. మంగళవారం హనుకొండ బస్టాండ్ లో హనుమకొండ, వరంగల్-1,2 డిపోలకు సంబంధించిన డీలక్స్ బస్సుల మహిళ ప్రయాణికుల లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరం సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎం పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించి మాట్లాడుతూ డీలక్స్ బస్సులలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులకు ప్రతి 15రోజులకు ఒకసారి ఈ గిఫ్ట్ స్కీం ద్వారా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీని మరింతగా ఆదరించి సురక్షితంగా ప్రయాణించాలని ఆయన కోరారు. మూడు డిపోలకు సంబంధించిన 9మంది మహిళా ప్రయాణికులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. డీలక్స్ బస్సులో ప్రయాణించి లక్కీ డ్రా ద్వారా బహుమతి పొందిన హనుమకొండ కుమార్ పల్లికి చెందిన ప్రయాణికురాలు గీతకు ఈ సందర్భంగా ఆయన బహుమతిని అందజేశారు. బహుమతులను కాసం పుల్లయ్య క్లాత్ స్టోర్స్ వారు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఓ) కే.భాను కిరణ్, వరంగల్-2 డిపో మేనేజర్ వీ.జ్యోత్స్న, హనుమకొండ బస్టాండ్ ఏఎంటి ఏ.స్వామి, ట్రాఫిక్ సూపర్ వైజర్స్ నజియా సుల్తానా, జ్యోత్స్న హనుమకొండ డిపో మెకానికల్ సూపర్ వైజర్ వి.చంద్రశేఖర్, ఉద్యోగులు పబ్బాల వెంకటేశ్వర్లు, అలీ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

## సీఐ పెండ్యాల దేవేందర్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని పలు పార్సెల్ ఆఫీసులు, కిరాణా షాపుల్లో, రైల్వేస్టేషన్స్, బస్టాండ్, అనుమానిత ఇండ్లలో నిషేధిత పదార్థాలు గుర్తించడానికి పట్టణ పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలంతో డాగ్ స్క్వాడ్ బృందంతో మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ తన సిబ్బంది కలిసి పలు పార్సెల్ ఆఫీసులు, కిరాణ షాప్, రైల్వేస్టేషన్, బస్టాండ్ మొదలగు ప్రాంతాల్లో, కొన్ని అనుమానిత ఇండ్లలో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ కోరారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** క్రీడల్లో గెలుపోటములు సహజమని వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ములుగు పోలీసులు ఇటీవల వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో మండలస్థాయి వాలీబాల్ క్రీడలను ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా, మంగళవారం జరిగిన ఈ క్రీడల్లో మండలంలోని బూరుగుపేట-అందుగులమీది గ్రామాల క్రీడాకారులు ఫైనల్ గేమ్ లో హోరా హోరీగా పోటీపడగా బూరుగుపేట క్రీడాకారులు ఫైనల్ గా విజయం సాధించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ వేడుకకు వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ హాజరై మండలస్థాయి వాలీబాల్ క్రీడల్లో మొదటి స్థానంలో గెలుపొందిన బూరుగుపేట టీంకు బహుమతి అందజేశారు. అదేవిధంగా ఫైనల్ వరకు చేరుకొని కొద్దిపాటి తేడాతో ఓటమి చవిచూసిన అందుగులమీది టీంకు సైతం ఎస్ఐ సతీష్ సెకండ్ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ యువత, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత క్రీడలపట్ల నైపుణ్యం సాధించాలన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు తొలిమెట్టు అని అన్నారు. క్రీడాకారులు ఓటమికి కృంగి పోకూడదని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**వరంగల్ వాయిస్, రేగొండ :** నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి రేగొండ మండలంలోని మొత్తం 156 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులందరికీ రూ.39,31,500 లు విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్ధేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముందు రైతు వేదిక ఎంట్రన్స్ వద్ద ఏర్పాటుచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులు, ప్రజాపతినిధులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్వేతారావు ఎంపీడీవో వెంకటేశ్వర స్వామి మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్ రేగొండ, కొత్తపల్లిగోరి. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, ఓం ప్రకాష్, సీనియర్ నాయకులు గూడూజి కిష్టయ్య, మోడెం ఉమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, జడ్పీటీసీ సాయిని విజయ, పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, మేకల భిక్షపతి, ప్రతాపరెడ్డి, ఆయిలు శ్రీధర్ గౌడ్, మైస భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ



**వరంగల్ వాయిస్, గోవిందరావుపేట :** మొట్లగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుర్సం కన్నయ్య సోమవారం మరణించారు. కాగా, బుధవారం మంత్రి సీతక్క మొట్లగూడెం గ్రామానికి చేరుకొని కనకయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిదంగా మృతుడి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అత్యుత్తమమైంది

**సీనియర్ ఇంటర్నేషనల్ జర్నలిస్ట్ ఎస్.వెంకట్ నారాయణ**

**కేయూలో జయశంకర్ సార్ 12వ ఎండోమెంట్ లెక్చర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యుత్తమమైనదని న్యూఢిల్లీ సీనియర్ ఇంటర్నేషనల్ జర్నలిస్ట్ ఎస్.వెంకట్ నారాయణ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో డాక్టర్ కె.జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని 'ఫెడరలిజం ఇన్ ఇండియా' అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు. డాక్టర్ కె.జయశంకర్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్వర్యంలో 'డాక్టర్ కే.జయశంకర్ 12వ ఎండోమెంట్ లెక్చర్'లో భాగంగా వెంకట్ నారాయణ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. అదే స్ఫూర్తి స్వాతంత్రం వచ్చిన తరువాత 565 స్వదేశీ సంస్థానాల విలీనంకు బాట వేసిందన్నారు. అందులో నిజాం పాలనలో ఉన్న తెలంగాణ కుడా ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం భారత యూనియన్ లో రాష్ట్రాల గొప్ప మొత్తంలో స్వయం ప్రతిపత్తి కలిగి ఉన్నాయన్నారు. రాజ్యాంగం సమయం, పరిస్థితులుకు అనుగుణంగా ఏకీకృత మరియు సమైక్యంగా, రెండుగా, ఒక ఫెడరల్ సిస్టంగా కానీ, యుద్ద సమయంలో యూనిటరీ సిస్టంగా రూపొందించారు మన భారత రాజ్యాంగ పితామహుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. దేశంలో ప్రజాస్వామ్య సంస్థలను పెంపొందించడంలో మన ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించారన్నారు. అదే విధంగా అయన అధికార బాష హిందీ విషయం, అల్ ఇండియా సర్వీసెస్ పరీక్షల విషయంలో ప్రజాస్వామ్య విధానాన్ని, సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. రాష్ట్రపతి పాలన, ఆర్టికల్ 356 ను విదింపులో ఆచితూచి అడుగులు వేయాలని సూచించారు. వివిధ సందర్భాల్లో, ప్రభుత్వాలు రాష్ట్రపతి పాలన, ఆర్టికల్ 356 విదింపు సందర్భాలు మారుతూ వచ్చాయని గుర్తు చేశారు.

## నీతి అయోగ్‌గా మార్పు..

కాల క్రమంలో ప్రణాళిక సంఘాన్ని నీతి అయోగ్ గా మార్చుటం జరిగిందన్నారు. ప్రాంతీయ అసమతుల్యతలను సరిదిద్దటం, ధనిక రాష్ట్రాలు, పేద రాష్ట్రాలకు సహకరించటం ఫెడరల్ స్ఫూర్తికి అవసరం అన్నారు. అంతర్ రాష్ట్ర మండలిని పునరుద్దరించాలన్నారు. వివాదాల పరిష్కారంలో, ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, నిర్ణయాలు తీసుకోవటంలో, సంప్రదింపులలో అంతర్ రాష్ట్ర మండలిది ప్రధాన భూమిక ఉంటుందన్నారు. ఆర్టికల్ 370 పై సుప్రీమ్ కోర్ట్ తీర్పు నేపథ్యంలో భారతదేశంలో ఫెడరలిజం భావన మరొక సారి చర్చగా మారిందన్నారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్ కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాల విభజన కొరకే అన్నారు. భారతదేశంలో రాజ్యాంగమే అత్యుత్తమ మైనది, రాజ్యాంగం ఫ్లెక్సిబుల్ మరియు ధృడత్వ మిశ్రమం అన్నారు. రాజ్యాంగం విస్తృత అధికారాలను కలిగి ఉంటుందని, అత్యవసర పరిస్థితి విదించినప్పుడు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి నిర్వీర్యం అవుతుందన్నారు. భారతదేశంలో ఏక పౌరసత్వం ద్వార ప్రాంతాల, సంస్కృతుల మధ్య ఐక్యత, జాతీయభావన పెంపొందుతుందన్నారు. దేశమంతట ఏకరూప పరిపాలన అందిచటంలో అల్ ఇండియా సర్వీసెస్ ప్రధాన పాత్ర ఉంటుందిని గుర్తు చేశారు. కేంద్రం, రాష్ట్రాలలో స్వేచ్చాయుత ఎన్నికల నిర్వహణ భారత ఎన్నికల సంఘ బాధ్యత అన్నారు. భారత ఫెడరల్ వ్యవస్థలో రాజకీయ భాగస్వామ్యంతో ఏకాభిప్రాయం నిరోధంగా ఉందన్నారు. అంతర్ రాష్ట్ర మండలి, జీఎస్టీ కౌన్సిల్ లు అనుమానాలకు దారి తీస్తోందన్నారు. భారత దేశం ఒక సమాఖ్య దేశంగా ఉండటంలో సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్య పార్టీల ఏకాభిప్రాయం అవసరం అన్నారు. విశ్రాంత ఆచార్యులు, విశ్వవిద్యాలయ పూర్వపు ఉపకులపతి డాక్టర్ కే జయశంకర్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఆచార్య ఎన్.లింగమూర్తి గొప్ప మానవతా వాది, పరిపాలన దక్షుడు అని డాక్టర్ జయశంకర్ ను కొనియాడారు. డాక్టర్ కె.జయశంకర్ ఫౌండేషన్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఆచార్య ఎ.శంకరయ్య మాట్లాడుతూ డాక్టర్ జయశంకర్ తన చివరి శ్వాస వరకు తెలంగాణ కోసం పని చేశారన్నారు. ఎన్నో వత్తిడిలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. డాక్టర్ కె.జయశంకర్ ఫౌండేషన్ ట్రస్ట్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర లెజిస్లేచర్ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ తన రిపోర్ట్ లో దేశ పరిణామాలకు అనుగుణంగా డాక్టర్ కే జయశంకర్ ఫౌండేషన్ ట్రస్ట్ నుంచి ఇప్పటి వరకు 11 స్మారక ఉపన్యాసాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిని ఒక కాఫీ టేబుల్ బుక్ గా తీసుకొస్తామన్నారు. అయన ఉపన్యాసాలను ఒక పుస్తక రూపంలో తెస్తాం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి తన అధ్యక్ష ఉపన్యాసంలో ప్రతి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని, మొత్తం గణాంకాలతో విషయాలను విశదికరించే వారు డాక్టర్ జయశంకర్ సార్ అన్నారు. అయన స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలన్నారు. అయన రాష్ట్రంలో ఉన్నా బయట రాష్ట్రంలో ఉన్నా అయన ఆశ, ధ్యాస అన్ని ప్రత్యేక తెలంగాణే అని గుర్తు చేశారు. పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ సుకుమారి, డాక్టర్ నవీన్, డాక్టర్ చిర్రా రాజు, పుల్లురి సుధాకర్, అనిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు అతిథిని శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, అతిధులు, డాక్టర్ జయశంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## వెంకట నారాయణను సన్మానించిన ప్రెస్ క్లబ్

వరంగల్ వాయిస్, హనుమకొండ : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులతో ఇండియాటుడే పూర్వ ప్రతినిధి, మల్టీ మీడియా ఇండిపెండెంట్ సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, డాక్టర్ ఎస్.వెంకట నారాయణ చిట్–చాట్ చేశారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి జర్నలిజంలో కూడా మార్పులు సంభవిస్తున్నాయని, ఇపుడు డిజిటల్ మీడియాదే హవా అని అన్నారు. పలువురు జర్నలిస్టులు అడిగిన సందేహాలకు ఆయన తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. పలు అంతర్జాతీయ అంశాలపై మాట్లాడారు. ఏ దేశమైనా మన భారతదేశంతో మంచి సంబంధాలు పెట్టుకోకపోతే మనుగడ కష్టం అని వ్యాఖ్యానించారు. ఈ నెల 22 నుంచి రెండు వారాల పాటు ఏపీలోని అమరావతికి వెళుతున్నట్లు ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవిత చరిత్ర రాయబోతున్నానని వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన వృత్తి పరంగా దేశ ప్రధానులతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ ఎస్.వెంకటనారాయణ ను ప్రెస్ క్లబ్ కార్యవర్గం శాలువాతో సత్కరించి, మెమోంటో అందించి గౌరవించింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం, జాయింట్ సెక్రెటరీ విష్ణువర్ధన్, పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్, పీవీ.మదన్ మోహన్, నేతలు వల్లాల వెంకటరమణ, చిలుముల్ల సుధాకర్, వేముల సదానందం, మెందు రవీందర్, అంతడపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ చిరస్మరణీయులు

**ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు**

**ఆయన సేవలను కొనియాడిన వక్తలు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సత్య శారదా, ప్రావీణ్య, గ్రేటర్ మేయర్ గుండు సుధారాణి సార్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ఆవిర్భావం కోసం పడిన తపనను కొనియాడారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని జయశంకర్ సార్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బండ ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణలో ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, తెలంగాణ వెనుకబాటు తనం, తెలంగాణ నీటి వనరులు, నియామకాలు, నిధులపై విస్తృతంగా పరిశోధనలు చేసి తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిన వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జయశంకర్ జయంతిని అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ అన్నారు. జయశంకర్ సార్ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కలెక్టరేట్ లో కూడా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరంగల్ కలెక్టరేట్‌లో..

తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన మహనీయుడు, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట సాధన కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## బల్దియా కార్యాలయంలో..

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సిటీ ప్లానర్ శైలజ, టీపీఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఏసీపీ ఖలీల్, జేఏఓ జగదేశ్వరి సూపరిండెంట్ లు బాకం సంతోష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com